NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 09-09-2024





## రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



నీలగిరి వార్త పెద్ద దోర్నాల.

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం వై.చెర్లోపల్లి గ్రామం, మోట్ల మల్లికార్జున పురం వద్దగల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని దూదేకుల. ఖాజాబీ రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎం పికైనట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు. నాదెం డ్ల ఆంజనేయులు తెలిపారు. రోప్ స్కిప్పింగ్ పోటీలో ఎన్నికైన దూ దేకుల ఖాజాబీకి ఫిజికల్ డైరెక్టర్ సిద్దయ్య,పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. జరగబోవు రోప్ స్కిప్పింగ్ పోటీలలో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థిని ఖాజాబీకి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాదెండ్ల ఆంజనేయులు,ఫిజికల్ డైరెక్టర్ సిద్దయ్య, తెలుగు ఉపాధ్యాయిని డి.మంగమ్మ,ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జనరల్ మజ్దూర్ క్రమబద్ధీకరణలో తీవ్ర అన్యాయం

★ఆవేదన చెందుతున్న 12 వేల మంది కార్మికులు



సింగరేణి కంపనీ లో ఇటీవల జనరల్ మజ్దూర్'గా లేఖలు అందుకున్న కార్మికులు తమకు అన్యాయం జరిగిందని ఆవేద చెందుతున్నారు. క్రమబద్ధీకరణ జనవరి నుంచి కాకుండా సెప్టెంబర్ నుంచి అమలు చేయడం వలన తమకు అన్యాయం జరిగినట్లు వారు వాపోతున్నారు. సింగరేణి యాజమాన్యం గత ఏడాది (2023 క్యాలండర్ సంవత్సరం) లో 190 మాస్టర్లు భూగర్భ కార్మికలు, 240 మాస్టర్లు నిండినా సర్ఫెస్ బదిలీ వర్కర్ కార్మికులను బెల్ట్ వ్యాప్తంగా 2364 మంది కార్మికులను జనరల్ మజ్దూర్ లుగా మార్చింది. అయితే ఇందులో కార్పొరేట్ లో 25, కొత్తగూడెంలో 17, ఇల్లందులో 9, మణుగూరులో 21, భూపాల పల్లిలో 476, రామగుండం 1టోవ ఏరియాలో 563, రామగుండం 2వ ఏరియాలో 50, రామగుండం 3వ ఏరియాలో 240, శ్రీరాంపూర్ ఏరియాలో 563, మందమర్రి ఏరియాలో 299, బెల్లంపల్లిలో 9 మంది కార్మికులు జనరల్ మజ్దూర్ లుగా మారిన వారిలో ఉన్నారు. అయితే ఈ కార్మికులకు జనవరి 1 నుంచి కాకుండా సెప్టెంబర్ 1 నుంచి అమలు చేయడం వలన వీరు ఆర్ధికంగా నష్టపోతున్నారు. వాస్తవానికి జనవరి నుంచి రావల్సిన ఇంక్రి మెంట్ ఎనిమిది నెలల ఆలస్యంగా అందుకుంటున్నారు. అంతేకాకుండా 7 యేండ్ల (భూగర్భ) కార్మికులు, 8 ఎండ్లకు ( సర్ఫేస్) వచ్చే "స్లో " ప్రమోషన్ కూడా అన్యాయం జరుగుతుంది. అంతర్గత ప్రమోషన్లలో కూడా ఈ ఎనిమిది నెలల ప్రభావం ఉంటుంది. ఇలా అనేక విధాలుగా నష్టం ఉంది కాబట్టి క్రమబద్ధీకరణను సెప్టెంబర్ నుంచి కాకుండా జనవరి నుంచి అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

**జనరల్ మజ్దూర్ అంటే ఎవ్వరూ?**

135 ఏండ్ల సింగరేణి చరిత్రలో వర్క్ నామ్స్ లేని డిజిగ్నేశన్ గా జనరల్ మజ్దూర్ చెప్పవచ్చు. కేవలం అటెండర్ కంటే తక్కువ స్థాయి అని మాత్రమే ఉంది. కానీ వీరు ఏమి చెయ్యాలని, వీరి పని విధానం ఏమిటి అని స్పష్టంగా ఎక్కడ లేదు. అందుకే వెట్టి చాకిరితో బానిస బతుకు వెళ్లదీస్తున్నారు అని చెప్పవచ్చు. చివరికి కోల్ కట్టర్, టెన్ డాల్, సపోర్ట్ మెన్ దాక అన్ని పనులకు జనరల్ మజ్దూర్ కార్మికులనే వాడుకుంటారు. గత కొన్ని ఏండ్లుగా కంపనీ లో "ఫ్యాన్ "ఖాళీలను కంపనీ భర్తీ చేయడం లేదు, చివరికి ఆ పనులు చేస్తూ అధికారులకు సేవ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతే కాకుండా టబ్బుల్లో ఇసుక, ఇటుక, రూఫ్ బొట్లు రాళ్ళను కూడా నింపి గనిలోకి పంపాలి. చివరికి అన్ని పనులకు అందరివాడుగా జనరల్ మజ్దూర్ కార్మికుల జీవితాలు మిగిలాయి. ఇంతా చేసినా యాక్టింగా రాస్తున్నారా అంటే? లేదు.

**టేండాల్ వీరికి తేడా ఏమిటి ?**

జనరల్ మజ్దూర్ కు వర్క్ నాంస్ లేక పోవడంతో ఏమి పనిచేయాలి అనే ప్రశ్న అప్పుడప్పుడు ఉత్పన్నం అవుతుంది. టేండాల్ ఏమి పని చెయ్యాలి? జనరల్ పని ఏమిటి అనే వివాదాలు కంపనీలో చాల సార్లు నెలకొన్నాయి. ఒకానొక దశలో మందమర్రి ఏరియా కె.కె 5 గనిలో సమ్మెకు కూడా ఈ సమస్య దారితీసింది. అప్పుడు కంపనీ లో బలంగా ఉన్నా సింగరేణి కార్మిక సమాఖ్య నాయకుడు మాదిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ (రమాకాంత్, అశోక్) ఈ సమస్యను పరిష్కరించి సర్దుబాటు చేసారు. 5 కిలోల కంటే తక్కువ బరువును జనరల్ మజ్దూర్ లు మోయాలని అంతకంటే ఎక్కువ బరువు ఉంటే టేండాల్ తీసుకెళ్ళాలని అప్పటి తీర్పు సారాంశం. కానీ ఇప్పుడు అన్ని పనులకూ జనరల్ మజ్దూర్ కార్మికులే దిక్కయ్యారు. సింగరేణి కంపనీ ఇప్పటికైనా క్రమబద్ధీకరణ తేదీ మార్చి న్యాయం చెయ్యాలని జనరల్ మజ్దూర్ కార్మికులు కోరుతున్నారు. అలాగే జనరల్ మజ్దూర్ల డిజిగ్నేషన్‌కు ఇప్పటికైనా వర్క్ నామ్స నిర్ణయం చెయ్యాలని లేకపోతే ఇది ఎప్పటికైనా పారిశ్రామిక వివాద అంశంగా మిగిలిపోనున్నట్లు కనిపిస్తుంది.



పోతుల పరంధాం కుమార్

సీనియర్ జర్నలిస్టు

9705346713

## ప్రభుత్వ ఆస్తులను కాపాడుతాం..



నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :

మందమర్రి మార్కెట్లో కేంద్రంలోని కాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన తీరు పై కాంగ్రెస్ నేతలు, బిఆర్ యస్ నేతలు, స్థానిక వ్యాపారులు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా సొత్తుకు సుదర్శన్, జంగిల్ రవీందర్, తమ్మిశెట్టి విజయ్ కుమార్, ఓరుగొండ రాజశేఖర్, సూరిబాబులు మాట్లాడుతూ పట్టణంలోని యస్ బి ఐ బ్యాంకు పక్కన ఉన్న వెయ్యి గజాలకి పైగా ఉన్న ఖాళీ భూమిని స్థానిక వ్యాపారి ఆక్రమించుకోవడం జరిగిందని అన్నారు. ఈ చర్యను వెతిరేకిస్తూ రాజకీయాలకు అతీతంగా అం దరు ముందుకు వచ్చి ప్రభుత్వ ఆస్తులను, ప్రజల సౌకర్యార్థం ఉపయోగించే విధంగా ఉండాలని సూచించారు. కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన చేరుకోవడంతో కబ్జాదారులు కనిపించకుండా వెళ్లిపోయారు.



## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బాలబాలికలచే గణపతి పూజ

- చిన్నారులకు ఆధ్యాత్మిక సాంప్రదాయాలను నేర్పించాలి
- నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ
- 101 మంది చిన్నారులు గణపతి సామూహిక పూజ
- చిన్నారులతో పాటలు భజనలు
- మట్టి గణపతి లతో ఘనంగా పూజలు
- మట్టి గణపతులను నిమర్జనం చేసిన చిన్నారులు
- నవరాత్రులు దేవాలయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తాం
- పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం బాలబాలికలచే సామూహిక గణపతి పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా పట్టణ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నతనం నుండే బాల బాలికలకు ఆధ్యాత్మిక సంస్కృతిని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పూజలో పాల్గొన్న చిన్నారులకు నోట్ బుక్స్ పెన్నులు అందజేశారు. ఆదిదేవుడు అయిన గణపతికి నవరాత్రుల్లో పూజలు నిర్వహించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.ప్రతిరోజు ఉదయం 10:30 కు కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.రెండవ రోజు దేవాలయంలో బెజవాడ శేఖర్ జయంతి , గార్లపాటి దామోదర్ లీలావతి,గట్టు మోహనయ్య, రాజేశ్వరి, గట్టు శశి కుమార్ వాణిశ్రీ, నీల హరిబాబు మాధవి, దంపతులు గణపతి పూజ నిర్వహించారు. చిన్నారులకు నోట్ బుక్స్ పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, రాచమల్ల వెంకటేశ్వర్లు, (ఆర్వీటి) గుద్దేటి



సత్యం, నీల అశోక్ ,సముద్రాల సహదేవ్, కర్ణాటక పురుషోత్తం ,గట్టు మోహనయ్య, ఇమ్మడి భద్రయ్య, గోవిందు కొండయ్య, ఇల్లెందుల శ్రవణ్, మహిళలు చిన్నారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యస్ఆర్ ఆండ్ బిజీయన్ఆర్ ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం

- కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వక్తలు ఉద్ఘాటన
- ఘనంగా గెంటేల నారాయణరావు వర్ధంతి
- రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ
- హొరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఖమ్మం, సెప్టెంబర్ 8:

యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన అపూర్వ సమ్మేళనంలో పెద్దసంఖ్యలో కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తొలుత సయ్యద్ ఇబ్రహీం ఆద్వర్యంలో కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65వర్ధంతిని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంకు ముందు మరణించిన కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు నివాళులు అర్పిస్తూ యస్.మణిభూషనా చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం ఈ కార్యక్రమంకు అధ్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాదిగా కృషి చేసిందన్నారు. మానవీయవిలువలు పెంపొందించడమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఎదురైనా సమావేశంకు హాజరైన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంశించారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నో ప్రొపెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ %ఁ%బిజీయన్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర, సంస్కృతిని సృష్టించిందని అన్నారు. కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13రకాలపిజీ కోర్సులు కళాశాలలలో ఉన్నా,అద్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకోర్టు, ఐటి హబ్



తరలించేపక్షంలో ఆభవనాలు కళాశాలకు కెటాయించాలని కోరారు. కళాశాలపూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారం దిశగా ఆలోచిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకరరావు మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వంను అందించిందని కొనియాడారు. భరత్ విద్యాసంస్థలు అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలు కొనియాడారు. అనంతరం సభలో"అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు", "చదువులమ్మ ఒడిలో జ్ఞాపకాలం!" పుస్తకాలను వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంను నాళ్ళ బానూచందర్, గోపి శెట్టి వెంకటేశ్వరరావులు నిర్వహించారు. రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి నాయకుడు, ప్రముఖ



యాంకర్ పూజారి గణాశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీని అతిథులు ప్రారంబించారు. కట్టెకోల చిన నరసయ్య కళాశాలలోని జ్ఞాపకాలను వివరిస్తూ కళాశాల ఇచ్చిన స్ఫూర్తితో సామాజిక స్పృహ కలిగిన మంచి జీవితాన్ని గడిపేందుకు దోహదపడిందని అన్నారు. కళాశాల జ్ఞాపకాలపై కలలు పంచిన జీవితం శీర్షికన తను రచించిన కవితను ఆలపించారు.అపూర్వ సమ్మేళనంకు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు అయిన మల్లం రమేష్ మాట్లాడే బొమ్మ విన్యాసాలు ప్రదర్శించారు. యం.పుల్లయ్య, కాల్వ కట్ట జాన్, గోవింద్, రచయిత దీకొండ చంద్రకళ, రిటైర్ న్యాయమూర్తి మాదార్, బిచ్చల తిరుమల రావు , తదితర పూర్వ విద్యార్థులు ప్రసంగించారు.

## యువ క్రీడాకారులు ముందుకు రావాలి : జిఎం జి. దేవేందర్

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్:

మందమర్రి ఏరియాలోని సి.ఇ.ఆర్ క్లబ్ వేదికగా డబ్ల్యూ పి ఎస్ అండ్ జి ఏ వారి ఆధ్వర్యంలో ఆదివారం 60వ వార్షిక క్రీడలను ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ప్రారంభించారు. ఏరియా స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ అలాగే షటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ క్రీడలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను రీజియన్ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జి.ఎం జి దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి %ఁ% ఎం.డి బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని గుర్తుచేస్తూ సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని అన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్ ఓ టు జి ఎం



రాజేశ్వర్ రెడ్డి, ఆఫీసర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సటుకూరి రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలావేంద్ర సత్యనారాయణ హెచ్ డివై పి ఎం మైత్రేయ బందు, హానరబుల్ సెక్రటరీ ఎం కార్తీక్, రీజియన్ స్పోర్ట్స్ సూపర్వైజర్ సిహెచ్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివ కృష్ణ, బాడీ బిల్డింగ్ కెప్టెన్ ఎం వెంకటేశ్వర్లు, జనరల్ క్యాప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ నీలగిరి వార్త 08:**
జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని న్యాల్కల్ మండలం అమీరాబాద్ గ్రామానికి చెందిన రవీందర్ శుక్రవారం రాత్రి న్యాల్కల్ నుండి తమ స్వగ్రామమైన అమీరాబాద్ గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో భారీ వర్షంతో రోడ్డు పైకి చికుర్తి వాగు నీరు రావడంతో వాగులో కొట్టుకుపోయి మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకుని డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి సహాయ సహకారంతో ఆర్థిక సహాయం అందజేశారు. జహీరాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ళ నాగిరెడ్డి. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ గౌడ్, కె.జగదీశ్వర్ రెడ్డి, రాజేష్, మున్ను పటేల్, అజామ్ పటేల్, రియాజ్, మైత్రి, దత్తు, విజయ్, ఫహీమ్, మోహిన్,సమిహొద్దిన్, శివప్రసాద్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ దర్బార్ మండి హొటల్ ప్రారంభం



**జహీరాబాద్ నీలగిరి వార్త 08:**
జహీరాబాద్ పట్టణంలోని సిద్ధి ఇంటర్నేషనల్ హొటల్ పక్కన నూతనంగా ప్రారంభించబడిన ఢిల్లీ దర్బార్ మండి హొటల్ ప్రారంభోత్సవంలో మాజీ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. ఆనంతరం హొటల్ యాజమాన్యం వారిని శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జహంగీర్ ఖురేషి, మోతీరం, మొహమ్మద్ యూనుస్, రాములు నేత పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు పూర్వ విద్యార్థుల అన్నదానం



**ఖమ్మం, సెప్టెంబర్ 8:**
మున్నేరు వరద బాధితులకు ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆదివారం అన్నదానం చేశారు. స్థానిక ఎస్ఆర్ బిజీ ఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని కళాశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమం మధ్యలో పూర్వ విద్యార్థులు స్థానిక కాల్వ ఒట్టు లారీ ఆఫీస్ ప్రాంతంలోని దాదాపు 150 మంది వరద బాధితులకు అన్నం కూరలు తీసుకువెళ్లి మధ్యాహ్నం అన్నదానం చేశారు.

## ఓబిసి ఆరాధ్య దైవంగా నిలిచారు బిపి . మండల్

**నీలగిరి వార్త,**
నేడు ఎల్లారెడ్డి పట్టణం నందు వెనుకబడిన తరగతుల బీసీ బాలుర వసతిగృహం నందు ఎల్లారెడ్డి బీఎస్పీ పట్టణ అధ్యక్షులు మర్లు సాయి బాబా బీసీ విద్యార్థి విభాగం ఎల్లారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు లింగమయ్య ఆధ్వర్యంలో బిందెశ్వర్ ప్రసాదు మండల్ 106 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ 1918 ఆగస్టు 25న సహర్సా విలేజి బీహార్లో జన్మించారు 1945 సంవత్సరంలో మెజిస్ట్రేట్గా పనిచేశారు. 1965లో ఎమ్మెల్యేగా పనిచేస్తూ ఎస్ ఎస్ పి. రాష్ట్ర పార్లమెంటరీ బోర్డ్ చైర్మన్గా పనిచేశారు 1979 సంవత్సరంలో బీసీ బ్యాక్ వర్డ్ క్లాసెస్ చైర్మన్గా రెండు సంవత్సరాలు పని చేస్తూ ఓ బి సిరిజర్వేషన్ కొరకు కొరకు నిరంతరం కృషి చేశారు భారతదేశంలో 52 శాతం జనాభా ఉన్నందున 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరినారు కానీ కేంద్ర ప్రభుత్వాలు సహకరించకపోవడంతోటి 1992 సంవత్సరంలో 27% విద్య ఉద్యోగులలో అవకాశం పొందింది కుల గణన జన గణన జరిగితే జనాభా ప్రతిపాదన ప్రకారం రిజర్వేషన్ పొందుతే విద్య ఉద్యోగ రాజకీయాలలో పెరిగే అవకాశం ఉంది ఇకనైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కుల గణచేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బిసి బాయ్స్ హాస్టల్ రాజేశ్వర్ గంగ ప్రసాద్ పోచయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**నీలగిరి వార్త,**

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోఠి లోని ఇసామియా బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు డా. చికోటి ప్రవీణ్ పలువురు చికోటి ప్రవీణ్ అన్న యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన శ్రావణమాసం ప్రత్యేక భజనలు, అన్నదానం



**జహీరాబాద్ నీలగిరి వార్త 08:**
ఝరాసంగం మండలంలోని కొల్లూరు గ్రామంలో శ్రీ రామేశ్వరుని మందిరంలో గత 41 రోజులుగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రావణమాసం ప్రత్యేక భజనలు ముగిశాయి. మనిషి మనుగడ ఒక్క దైవంతోనే ముడిపడి ఉందని అలాంటి దైవంను మరచిపోకుండా నిత్యం మన ఆత్మలో ఆ పరమాత్మను నిలుపుకున్నప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందని శ్రీకాంత్ పాటిల్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా శ్రావణమాసంలో ప్రత్యేక భజనలు చేస్తున్నామని భక్తి భావం ఉన్నప్పుడే మనిషికి ముక్తి లభిస్తుందని, మానవ మనుగడకు భక్తి ఎంతో ముఖ్యమని అన్నారు. అలాగే ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భజనకు సహకరించిన పెద్దలకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు రోజున అన్నదానంతో పాటు 41 రోజులుగా భజనలు చేసిన భక్తులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందు పటేల్, భజన మండలి సభ్యులు కాశీనాథ్, నాగనాథ్, గురు, ఓం, బబ్లూ సుభాష్, సంగమేశ్, సంగన్న బాబు, ఉమేష్, బాణోత్ సుభాష్, విరాన్న చింతల గట్టు శివరాజ్, నాగేష్, విష్ణు, శుభకర్, విఠల్, పాండు బీరప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇద్దరు దారి దోపిడి దొంగలను పట్టుకున్న హద్నూర్ పోలీసులు



**జహీరాబాద్ డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి వెల్లడి**

**జహీరాబాద్ నీలగిరి వార్త 08:**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రుక్మాపూర్ వద్ద దారి దోపిడి దొంగలను హద్నూర్ పోలీసులు అరెస్టు చేశారు. సంగారెడ్డి జిల్లా హద్నూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆదివారం జహీరాబాద్ డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి దారి దోపిడి వివరాలను మీడియా సమావేశం నిర్వహించి వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ కు చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా దారి కాచిన దొంగలు దంపతులపై దాడి చేసి మూడు తులాల పుస్తెలతాడు దొంగిలించారని తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హన్మంతు నేతృత్వంలో హద్నూర్ ఎస్ ఐ రామనాయుడు, ఝరాసంగం ఎస్ ఐ నరేష్ వారి సిబ్బంది, జహీరాబాద్ పోలీస్ క్రైమ్ టీం జైపాల్ రెడ్డి, నర్సింహా, అస్లాం లు గాలింపు చేపట్టి దోపిడీకి పాల్పడిన దొంగలను అరెస్టు చేశారన్నారు. దోపిడీకి పాల్పడిన కర్ణాటకలోని బీదర్ కు చెందిన సయ్యద్ ముహమ్మద్ (25), షేక్ నదియాల్ (22) అదుపులోకి తీసుకొని చోరీ చేసిన పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలి



**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్**

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రకృతి సమతుల్యత కోసం, మంచినీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకునితో తొలి పండుగ వినాయక చవితిని జరుపుకోవాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా శనివారం నాడు ఉదయం చల్లా బ్రదర్స్ చల్లా లక్ష్మికాంత్ , చల్లా లక్ష్మిప్రసాద్ల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని విటి రోడ్ భూమిరెడ్డి హాస్పిటల్ సమీపంలో 500 మందికి అరటి ఆకులలో పెట్టి బంకమట్టి వినాయక విగ్రహాలు, జ్యూట్ బ్యాగ్ లు, చేతి సంచులు, గులాబీ మొక్కల పంపిణీ అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. భక్తుల ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మికాంత్ మాట్లాడుతూ కెమికల్స్ వున్న విగ్రహాలు చెరువులలో నిమజ్జనం చేయడం వలన చెరువులో నీరు కలుషితం అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మికాంత్ దంపతులు, చల్లా లక్ష్మి ప్రసాద్ దంపతులు, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్, క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, బెలిదె శ్రీనివాసులు, బిక్కుమల్ల కృష్ణ, మంచాల శ్రీనివాస్ గుప్త, తల్లాడ సోమయ్య, కర్నాటి సురేందర్, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి, వాస నర్సింహారావు, ఓరుగంటి రామ్మూర్తి, ముప్పారపు నాగేశ్వరరావు, తోట కిరణ్, ముప్పారపు నరేందర్, యాదా కిరణ్, వంగవీటి రమేష్, బైరబోయిన శ్రీనివాస్, విడకా వెంకటేశ్వర్లు పలువురు ఆర్యవైశ్య నాయకులు , పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**46వ వార్డులో బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయం**

**46వ వార్డు లో గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
సర్వ విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 46వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంగోతు బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. 46వ వార్డులో ఆంగోతు బావ్ సింగ్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు అష్ట ఐశ్వర్యాలు సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులు చిన్నారులతో ఫోటోలు సెల్ఫీలు దిగి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆంగోతు బావ్ సింగ్, ప్రధాన కార్యదర్శి మద్దూరి సుధాకర్, కార్యవర్గ సభ్యులు పబ్బ ప్రకాష్, మదూరి ఉపేందర్, శ్రీరంగం కళ్యాణ్, చిట్టి పాక రాములు, బౌరోజు వెంకటేశ్వర్లు, నర్ర రాఘవరెడ్డి, ఉన్నం సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## వినాయక మండపాలను సందర్శిస్తూ తగు సూచనలు సలహాలు చేస్తున్న సిద్దిపేట ఏసిపి మధు





**నీలగిరి -సిద్దిపేట జిల్లా ప్రతినిధి**
సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శిస్తూ మండప ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున తీసుకుంటున్న చర్యల గురించి తెలియపరుస్తూ మండపాలను సందర్శిస్తున్న సిద్దిపేట ఏసిపి మధు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు సంబంధించిన నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ చిన్న సమస్య ఉన్న ఆ డిపార్ట్మెంట్ అధికారికి ఫోన్ చేసి తెలపాలని సూచించారు. వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు.

## గణేష్ విగ్రహం, డిజె సౌండ్ సిస్టం బాక్సుల వితరణ

**గుగులోతు దంపతుల ఔదార్యం**



**వైరా, నీలగిరి వార్త సెప్టెంబర్8:**
గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు. కొనిజర్ల మండల పరిధిలోని ఉప్పల చెలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పదివేల రూపాయలు గణేష్ విగ్రహం, 20 వేల రూపాయల డీజే సౌండ్ సిస్టం బాక్సులను ఉప్పల్ చెలక గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీలకు అందించారు. ఈ సందర్భంగా గుగులోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి విఘ్నాలు లేకుండా విఘ్నేశ్వరుడు పూజ కనివిని ఎరుగని రీతిలో జరుపుకుంటున్న నేటి రోజు కూడ అత్యంత శోభయామానంగా గణపతిని పూజించి అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వుండాలని భక్తితో గణనాధున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చెలక గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**
జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది.అని నియోజకవర్గ ఇంచార్జి బిట్ల.సురేందర్ తెలిపారు. డివిజన్ అధ్యక్షులుగా మర్లు సాయిబాబా, ఉపాధ్యక్షులుగా పర్మల్ల రాజుకొక్కుల దత్తు, మార్ల.సాయిలు.
చినూర్ సాయిలు, ప్రధాన కార్యదర్శి జీవన్, కోశాధికారి రొడ్డ సాయిబాబు.గర్లను ఎన్నుకోవడం జరిగినది . అతి త్వరలో మండల,పట్టణ కమిటీలు వేయడం జరుగుతుంది తేదీలను ప్రకటిస్తాము ఇట్టి కార్యక్రమంలో ఎలక్షన్ నిర్వాహకులు జిల్లా గౌ. అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న,జిలా అధ్యక్షులు గంగాధర్ ,బిడిఎస్ఎఫ్ నాయకులు విట్ఠల్ , యాదయ్య టీచర్ ,నిర్వహిచారు ఇంకా ఇందులోజిల్లాఉపాధ్యక్షులు ఆటక్కరి బాబులు వెంకటయ్య లింగంపల్లి తాజా మాజీ సర్పంచ్ బండి రాజయ్య ముదం సాయిలు ,భూపతి,సంగయ్య,కుసులకంటి సాయిలు,కొంగటి, సంజీవులు మొదలగువారు పాల్గొనడం జరిగింది.



## టిపిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నీలగిరి వార్త,
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసీసీ ) అధ్యక్షులుగా నియ మితులైన గౌ. శ్రీ బొమ్మ. మహేష్ కుమార్ గౌడ్ కు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అని ఆయన అన్నారు.

## సీఎం సహాయ నిధికి రెండు లక్షల విరాళం ఇచ్చిన వి బి జి సంస్థల వ్యవస్థాపకులు రాజు మడిపడిగే



నీలగిరి వార్త హైదరాబాద్:-
ఈనెల వచ్చిన వరదలకు సహాయంగా వి బి జి ఆండ్ ఎం ఎం ను మడిపడిగే రాజు గుప్త రెండు రాష్ట్రాలకు కలిపి రెండు లక్షల రూపాయల ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో వచ్చిన వరదలు తన మనసు ఎంతో కలిసి వేసిందని అందుకే సహాయం చేస్తున్నానని తెలియజేయడం జరిగింది.

## యువత బిజెపి క్రియాశీల సభ్యత్వం తీసుకోండి



నీలగిరి వార్త హైదరాబాద్:-
హైదరాబాద్ నగరంలో బిజెపి సీనియర్ నాయకులు , జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ జాతీయ విలువలు, జాతీయ సమగ్రత, జాతీయ భావాలు ఒక బీజేపీ పార్టీతోనే నెరవేరుతాయని యువత బిజెపి క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన ఉప్పల శ్రీనివాసగుప్త





నీలగిరి వార్త / సెప్టెంబర్ 8
ఎల్బీనగర్ లోని బి.యన్.రెడ్డి ఆఫీసర్స్ కాలనీ లో ఇంటర్నేషనల్ వైశ్యపరేషన్ వనస్థలిపురం డివిజన్ జనరల్ సెక్రెటరీ మహేష్ గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ మరియు టి పి సి సి ప్రచార కమిటీ కో కన్వీనర్ మా అన్నగారు ఉప్పల శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్ మరియు ఇంటర్నేషనల్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా యువజన నాయకుడు లోకేష్, డాక్టర్ రవి వర్మ, వేణుగోపాల్, శ్రీనివాస్, అశోక్,వెంకటేష్, ఆఫీసర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మరికొందరు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 8):
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ముత్తడి. రమాదేవి, ఆమెతో పాటు మజ్జిగ లక్ష్మారెడ్డి, ఇటికల రాజిరెడ్డి, లెక్కల శ్రీనివాస్ రెడ్డి,అశోక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భీష్మ, సిద్దెంకి రామిరెడ్డి, పాశం రంగారెడ్డి, ఇటికాల నాగిరెడ్డి, ఇటికాల జగన్ రెడ్డి, ఇటికాల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విఘ్నేశ్వరునికి పూజలు

**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన దంపతులు**
**మండపం వద్ద నియమనిష్టలతో నవరాత్రులు పూజలు**
**మద్యం మాంసాహారం ముట్టని కమిటీ సభ్యులు భక్తులు**
**అత్యంత పవిత్రంగా కొండలరావు నగర్‌లో పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వరుడు**
**ఉదయం సాయంత్రం పూజలు రాత్రి వివిధ సంస్కృతిక కార్యక్రమాలు**







దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని కొండలరావు నగర్‌లో ప్రతిష్టించినటువంటి విఘ్నేశ్వరుని వద్ద ఆదివారం ఎల్ఐసి డివో వాంకు నావత్ లిమ్యా నాయక్ కమల దంపతులతో పాటు కేతావత్ పద్మ హరిలాల్ నాయక్ దంపతులు, విఘ్నేశ్వరునికి మండప పురోహితుడు గంప శశి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మండపంలో విఘ్నేశ్వరుని ప్రతిష్టించిన రోజు నుండి పూర్తి నిమజ్జనం వరకు తదనంతరం సైతం దేవాలయ కమిటీ మద్యం మాంసాహారానికి దూరంగా ఉంటామని తెలిపారు ఇక్కడ ప్రతిష్టించినటువంటి విఘ్నేశ్వరుని వద్ద కోరిన కోరికలు నెరవేరుతాయని గత సంవత్సరం స్వామివారిని దర్శించిన మీసేవ రమేష్ కోరిన కోరికలు నెరవేరాయని అందుకే 50 కేజీల లడ్డును స్వామి వారికి సమర్పించారని తెలిపారు. భక్తులకు ప్రజలకు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కేతావత్ హనుమ నాయక్, వాంకునవత్ లిమ్యా నాయక్, కేతావత్ మణిపాల్ రాధాకృష్ణ, కేతవత్ మున్నా, వాంకునావత్ తౌర్య, నూతనగంటి రామలింగం, సముద్రాల శ్రీనివాస్, వెంకటయ్య ,ఈశ్వరయ్య, హరిలాల్ ,సుభాష్ ,మకట్లాల్, ,తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత పౌరులను తీర్చిదిద్దేది గురువులే.....

**సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి**



జహీరాబాద్ నీలగిరి వార్త 08:
సమాజంలో ఒక చిన్నారి ఏ రంగంలో రాణించాలన్న వారిని గుర్తించి ప్రోత్సహించి అన్ని విధాల ముందు చూపులు చూపించడమే గురువుల ప్రథమ కర్తవ్యం అని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వివిధ పాఠశాలల్లో మెరుగైన విద్యను బోధించినటువంటి ఉపాధ్యాయులకు సన్మానించారు. నేడు సమాజంలో ఒక పౌరుడు ఏ రంగంలోనైనా రాణించగలుగుతున్నాడు అంటే అతని విజయం వెనకాల గురువు ప్రోత్సాహం పూర్తిస్థాయిలో ఉంటుందని అన్నారు. నేడు ఇంతమంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇక్కడ ఉన్న వారందరూ కూడా ఏదో ఒక గురువు వద్ద విద్యను నేర్చుకొని వారి యొక్క ప్రోత్సలంతోనే ఈ స్థాయికి ఎదగడం జరిగిందని అన్నారు. విద్యాబోధనలో రోజురోజుకు వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ విద్యకు సమానంగా ప్రైవేటు విద్యాసంస్థలు కూడా విద్యను బోధించి తమ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొనుచున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. ట్రస్మ వారు జహీరాబాద్ నియోజకవర్గంలో చేపడుతున్నటువంటి కార్యక్రమాలు ఎంతో అభినందనీయం వారికి తమ సహాయ సత్కారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఎంఈఓ బసవరాజ్ మాట్లాడుతూ తక్కువ ఫీజులతో అన్ని వర్గాల వారికి విద్యను బోధిస్తున్నటువంటి తస్మా సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అమలుపరుస్తున్నటువంటి నియమ నిబంధనలో పాఠశాలల నిర్వాహకులు అందరూ పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్రస్థాయిలో అవార్డు గ్రహించినటువంటి వికలాంగుడైన మాణిక్ ప్రభు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్మ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీశైలం, గౌతం, చంద్రశేఖర్, లు ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మల్లికార్జున్, హయత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అలిముద్దీన్ దంపతులు, ట్రస్మా సభ్యులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, సంతోష్ ,విట్టల్ ,శంకర్ రెడ్డి, సునీల్, సౌరబ్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ ఖయ్యూం, విట్టల్, సునీత, సరోజ, అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఉజ్వల్ రెడ్డి బృందం



జహీరాబాద్ నీలగిరి వార్త 08:
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నూతన రథ సారథిగా ఏఐసీసీ ద్వారా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి వారి బృందంతో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మీలాంటి సీనియర్ నాయకుని రథసారథిగా బాధ్యతలు అప్పగించిన శుభ సందర్భంగా వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో గాడి తప్పిన పరిపాలన పక్కదారి పడుతున్న ప్రభుత్వ ఖజానా

**సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి**



నీలగిరి వార్త / సెప్టెంబర్ 8 నల్గొండ జిల్లా ప్రతినిధి :
గ్రామాలలో ప్రత్యేక పాలనతో ప్రజల బాధలు వర్ణనాతీతంగ తయారయ్యాయి అసలు ప్రభుత్వ యంత్రాంగం ఉన్నదా లేదా అన్నట్లు ప్రస్తుతం అనిపిస్తుంది ముఖ్యంగా సర్పంచ్‌ల పాలనలో గ్రామసభలు జరిపి చిన్న పెద్ద సమస్యలు ఉంటే గ్రామ ప్రజలు నాయకులు గ్రామ సభ దృష్టికి తెచ్చేది,ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో అసలు గ్రామసభలు లేకుండ పోవడం వలన గ్రామాలలో ఉన్న సమస్యలపై ప్రజలు అధికారులకు చెప్తే నిధులు లేవు అని సమాధానం చెప్పి మరల అధికారులు గ్రామాలలో పనులు చేయకుండా ప్రభుత్వ నిధులు వచ్చినప్పుడు మాత్రం అభివృద్ధి పనులు చేయకుండ అక్రమంగా నిధులు డ్రా చేసుకుంటున్నారు, నిధులు డ్రా చేయడంమే కాకుండ కొన్ని గ్రామ పంచాయతీలలో కొంతమంది అధికారులు పంచాయతీ సిబ్బందితో పనులు చేయించిన వాటికి కూడా పై అధికారులతో కుమ్మక్కై'ఎంబి'లు పెట్టుకుని నిధులు డ్రా చేసుకుంటున్నారు ఇట్టి విషయం మండల అధికారుల దృష్టికి తీసుకుపోయినా మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలకే పరిమితమవుతున్నారు తప్ప సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదు కాబట్టి ప్రత్యేక అధికారుల పాలల్లో మొత్తం అవినీతిమయంగా మారిందని దీనిపై జిల్లా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని అవినీతి జరగకుండ చర్యలు తీసుకోవాలని గ్రామాలలో గ్రామ సభలు జరిపినట్లయితే అధికారుల అవినీతిని అరికట్టే ఆస్కారం ఉంటుందని ప్రజా సమస్యలు తీర్చుటకు నిధులు సక్రమంగా ఉపయోగించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి చారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి



నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 08:
మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఊరుపక్క కవిత ,శంకర్, కూతుర్లు తేజశ్రీ, సాన్విత్ తేజ్ ,నూతన పట్టు వస్త్రాలంకరణ విజయ గార్డెన్ మర్రిగూడ లోజరిగిన కార్యక్రమానికి హాజరైమాజీ జడ్పిటిసి ఎవిరెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గెలవాల్ రెడ్డి ,నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వట్టి కోటి సుధాకర్, వట్టికోటి సత్తయ్య, వట్టికోటి శేఖర్, వట్టికోటి యాదయ్య, ఊరుపాక వెంకటయ్య, భూసిపాక శాంతి కుమార్, ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు .

## కొర్ర కృష్ణకాంత్‌ను సన్మానించిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



నీలగిరి వార్త /సెప్టెంబర్ 8 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్
మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల మాజీ ఎంపీటీసీ కొర్ర కాంతి భర్త కొర్ర కృష్ణకాంత్ ప్రభుత్వ గణిత ఉపాధ్యాయుడిగా మిర్యాలగూడ పట్టణము ప్రభుత్వ పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మెరుగైన విద్యను పేద పిల్లలకు అందిస్తున్న దానికి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి రవీంద్రభారతి ఆడిటోరియం లో రాష్ట్ర ముఖ్యమంత్రిచే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భం గా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హౌసింగ్ బోర్డు లోని వారి స్వగృహమునకు వెళ్ళి మంచి మెలకువలతో విద్యనందిస్తున్నందుకు, వారి విశిష్ట సేవలకు గుర్తింపుకు ఫలితంగా అవార్డు పొం దినం దుకు అభినందించి శాలువతో ఘనంగా సన్మానించి శు




భాకాంక్షలు తెలియయజేశారు. కార్యక్రమములో గంటా శ్రావణ్ రెడ్డి, పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సక్రాం నాయక్, గవర్నమెంట్ టీచర్ స్కైలాబ్ నాయక్, శ్రీను నాయక్, వాల్య నాయక్, వెంకన్న,వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సన్మానం



హయత్ నగర్ నీలగిరి వార్త :సెప్టెంబరు 7):
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్వర్యంలో నీలగిరి వార్త రిపోర్టర్ అంజనేయులు గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవము



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందా నగర్ డివిజన్ పరిధిలో గల తపస్వి ఫౌండేషన్ అనాధ శరణాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విచ్చేసి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ (నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, షార్ప్ నర్లు, ఎరేజర్లు, ఎక్కాల పుస్తకాలు మొదలగునవి), పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ " అక్షరజ్ఞానంతోనే సమాజంలో అసమానతలు తొలగుతాయి" అని అన్నారు. " విద్య వినయం, విజ్ఞానం, వినమ్రత, సంస్కారాన్ని మానవీయ విలువలను నేర్పుతుంది. విద్య తోనే మానవుని యొక్క సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది " అని అన్నారు. " అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని జరుపుకోవడమనేది అక్షరాస్యత పట్ల మానవదృష్టిని పోత్సహించడం మరియు మానవ అభివృద్ధితో పాటు వారి హక్కులను తెలుకోవడానికై యూనేసోకో వారు 1967నుండి సెప్టెంబర్ 8వ ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం 'అక్షరాస్యత. బహుభాషా విధానం' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించడానికి గల ప్రధాన ఉద్దేశ్యం బీదరికాన్ని నిర్మూలించడం, శిశు మరణాలు తగ్గించడం, జనాభా పెరుగుదలను నియంత్రించడం, లింగ సమానత్వాన్ని సాధించడం లాంటివి అక్షరాస్యతతోనే సాధ్యము. అక్షరాస్యత కుటుంబ మరియు దేశ స్థితిని ఉన్నతంగా పెంచే సామర్థ్యం కలిగి ఉంటుంది. నిరంతరము విద్యను ప్రోత్సహించడానికి కుటుంబ, సమాజం మరియు దేశ కోసం వారి బాధ్యతలను అర్థం చేసుకోవడానికి ఈ అక్షరాస్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము" అని తెలిపారు. " భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి. మన దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉంది. అలానే పట్టణ ప్రాంతాల్లో కూడా మహిళల, బాలికల అక్షరాస్యత చాలా తక్కువగానే ఉంది. కావున సంపూర్ణ అక్షరాస్యత సాధనకై ప్రభుత్వము పౌర సమాజము కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అక్షరాస్యత అంటే కేవలం చదవడం, వ్రాయడంతోటే ఆగకుండా విలువలు గుణాత్మకతలతో కూడిన ఉన్నత చదువులకై వయోజనులు, యువతీ, యువకులు అడుగులు ముందుకు వేసి దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలి. అంతేకాకుండా అక్షరాస్యత వలన జాతీయ సమైక్యత,సమగ్రత, మన సనాతన సంస్కృతి సంప్రదాయాలతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాల సంస్కృతి సంప్రదాయాలతో పాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు అవకాశం ఉంటుంది " అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నందూరి వెంకటేశ్వరరాజు, జనార్ధన్, ఉమా చంద్రశేఖర్, జి వి .ధర్మసాగర్, జిల్ మల్లేష్, ఆశ్రమ నిర్వాహకురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడు అందరికి శుభం కలిగించాలని వేడుకున్నా...

**చందానగర్, మియాపూర్ సీఐలకు సీడ్ గణేష్ ప్రతిమలు అందజేత**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్**





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలుగు రాష్ట్రాల్లో వరదలు తగ్గి, ప్రజలు అంత సుఖ సంతోషాలతో జీవించాలని గణనాథుడిని వేడుకున్నట్లు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. వరదలు తగ్గి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సీడ్ గణేష్ ప్రతిమలను భక్తులకు అందజేశారు. అలాగే చందానగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పాలవెల్లిని, మియాపూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ దుర్గా రామ లింగప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు వారికి సీడ్ గణపతి ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వినాయక చవితి అంటే హైదరాబాద్ వాసులకు ఓ పెద్ద పండుగ వంటిదన్నారు. భక్తి శ్రద్ధలతో నవరాత్రులు పూజలు చేస్తారన్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రగతిలో మరింత ముందుకు సాగేలా చూడాలని ఆ గణనాథుడిని వేడుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న రవీందర్ యాదవ్.. రానున్న రోజుల్లో భారాస పార్టీ మరింత బలపడనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.

## జెడ్ పి హెచ్ ఎస్ మియాపూర్ ఎన్‌సిపి విద్యార్థులు కేరళలో జరిగే ఆలిండియా ట్రెక్కింగ్ క్యాంపు కు ఎంపిక







శేరిలింగంపల్లి నీలగిరి వార్త

జెడ్ పిహెచ్ ఎస్ మియాపూర్ కు చెందిన తొమ్మిదవ తరగతి చెందిన ఎనిసిపి విద్యార్థులు సి తులసి కె లలిత తమ అసోసియేట్ ఎన్ సి పి ఆఫీసర్ అయిన హిమబిందు ఆధ్వర్యంలో 7 తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ సికింద్రాబాద్ నేతృత్వంలో అధ్బుత ప్రతిభ కనబరిచి ఎన్సిపి డైరెక్టరేట్ కేరళ లక్ష్య దీప్ వారి అధ్వర్యంలో కేరళలో ఇడుకి జిల్లాలో ఈ నెల పది నుండి పదిహేడు వరకు జరిగే ట్రెక్కింగ్ క్యాంపు కు ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు ఈ సందర్భంగా ఎంపిక కాబడిన విద్యార్థులకు అసోసియేట్ ఎన్ సి పి ఆఫీసర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె వసుంధర అభినందనలు తెలియజేశారు.

## ఉద్యమ కారులకు న్యాయం జరగాలి

**జె ఏ సి చైర్మన్ ప్రొఫసర్ కోదండరామ్ కి వినతి పత్రం సమర్పించిన మల్లికార్జున శర్మ, సాయన్న నర్సింగరావు, భేరి రామచందర్ యాదవ్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ ఉద్యమ కారుల తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మల్లికార్జున శర్మ సంగారెడ్డి ఆర్కే సాయన్న నర్సింగరావు రామ చందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ముఖ్య సలహాదారు జేఏసీ చైర్మన్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పోరాట దిగ్గజం జేఏసీ చైర్మన్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంని కలిసి శేరిలింగంపల్లి టిఆర్ఎస్ ఫౌండర్ అధ్యక్షులు మల్లికార్జున శర్మ గంగారపు సంగారెడ్డి, ఆర్కే సాయన్న ముదిరాజ్ ,నర్సింగ్ రావు , జేబీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామ్ చందర్ యాదవ్, కోదండరాం సార్ కి ఉద్యమకారులకు న్యాయం చేయాలని మేమోరాండం ఇవ్వడం జరిగింది. కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు ఉన్న 1969 తొలి దశ ఉద్యమంలో 369 మంది చనిపోయిన అనేకమంది ఉద్యమకారులను కొందరికే న్యాయం జరిగింది అందరికీ న్యాయం జరగలేదు. మలిదశ ఉద్యమం 2001 నుండి 2014 వరకు కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం వేళ్ళ మీద లెక్కించేంత కొంతమందికి న్యాయం చేశారు చాలామంది ఉద్యమకారులు ప్రాణాలకు తెగించి పోరాటం చేశారు రోడ్ షో వంటవార్పు బస్సు యాత్ర మోటార్ సైకిల్ ర్యాలీ కార్ ర్యాలీలు బస్సు యాత్ర, పాదయాత్రలు మిలీనియం మార్చ్ రోడ్ల దిగ్బంధం రైల్వే రోకో కార్యక్రమం సకల జనుల సమ్మె ఒకటి ఏమిటి ఆర్టీసీ సమ్మె వరకు అన్ని సమ్మేళనం ఉద్యమాల్లో పోరాటం విప్లవ రూపంలో ఉద్యమాలు చేసిన ఆయిన న్యాయం జరగలేదని ఉద్యమకారులు బాధతో కోదండరాం జేఏసీ చైర్మన్ కి విన్నవించుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని 250 గజాల ఇంటి స్థలం కనీస పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా మీరు పెట్టారని గుర్తు చేయాలని కోదండరాం కి మనవి చేయడం జరిగింది. మరొక విషయం మొట్టమొదట మెదక్ జిల్లాలో స్టార్ట్ అయిన ఈ తెలంగాణ ఉద్యమం కరీంనగర్ వరంగల్ నల్గొండ పాత పది జిల్లాలకు ఉధృతంగా ఉద్యమం పాకింది తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లాలో స్టార్టై నల్గొండ వరంగల్ మెదక్ మహబూబ్నగర్ అన్ని ప్రాంతాలకు విస్తరించి తెలంగాణ పాత పది జిల్లాల్లోనూ తన ప్రాణాలకు తెగించి ప్రాణాలొడ్డి తెలంగాణ ఉద్యమకారులు పోరాటం చేయడం జరిగింది ఈ విషయం రేవంత్ రెడ్డి కి గుర్తు చేసి దయచేసి పెన్షన్స్ సౌకర్యం మరియు ఇంటి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన సరే లేదా 250 గజములప్లాట్ ను కేటాయించాలని కోదండరాం సార్ ని కోరడం జరిగింది. శ్రీకాంతాచారి నిలువునా పెట్రోల్ పోసుకొని చనిపోయిన యాదిరెడ్డి పార్లమెంట్ సాక్షిగా చనిపోయిన పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ తన ప్రాణాన్ని తెలంగాణ ఉద్యమం కోసం బలి చేసిన ఎందరో మరి మరెందరో చాలామంది సుమారుగా 12 60 మంది వరకు చనిపోయినట్టు అనధికార లెక్కలు ప్రభుత్వం దగ్గర లెక్కలు లేవని చెప్పడం అన్యాయం అన్ని లెక్కలు ఉన్నా టిఆర్ఎస్ పార్టీ న్యాయం చేయలేదని




ఉద్యమకారులు వాపోతున్నారు అందుకని కాంగ్రెస్ ప్రభుత్వం దయచేసి ఉద్యమకారులకు న్యాయం జరిగేటట్లు మరియు ఉద్యమకారులను గుర్తించి రెండు వందల యాభై గజాల స్థలం లేదా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పెన్షన్ చూడాలని కోదండరాం కి మనవి చేయడం జరిగింది ఇందులో ఉద్యమకారులు మల్లికార్జున శర్మ, సంగారెడ్డి ,ఆర్కే సాయన్న, నర్సింగ్ రావు,భేరి రామచందర్ యాదవ్, తుల్జా రెడ్డి శ్రీనివాస్ ముఖ్య నేతలు అందరూ పాల్గొని మెమొ ఇస్తూ కోదండరాం సార్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది .

## హయత్ నగర్ కోర్టులో ఘనంగా వినాయకచవితి వేడుకలు

**హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్**









హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 8):

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హయత్ నగర్ లోని 7వ,మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో వినాయక చవితి వేడుకలు హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ పూజ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు న్యాయమూర్తి ఏడవ జూనియర్ సివిల్ జడ్జీ సాంకేతిమిత్ర, న్యాయవాదుల పరస్పర సహకార సంగం సంచాలకులు బాచిరెడ్డి శాయిరెడ్డి ,పోక్సో కోర్టు స్పెషల్ పిపి బర్ల సునీత, రంగారెడ్డి జిల్లా కోర్టు జనరల్ సెక్రటరీ గులగారి కృష్ణ , సీనియర్ న్యాయవాది శేరి ప్రతాపరెడ్డి ,కోర్టు సూపరింటెండెంట్ దార రాములు ,శారదా , నాజర్ లక్ష్మి కాంతరెడ్డి జనరల్ సెక్రటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, ట్రెజరర్ తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బండి నరేష్, లైబ్రేరియన్ మేకల సతీష్, గేమ్స్ సెక్రెటరీ మసీదు శివకుమార్, లేడీ రిప్రజెంటివ్ తూము సరిత, కార్యవర్గ సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, తూమ్ నాగిరెడ్డి, వేదం సాయికృష్ణ, సోమపంగు రాజేష్, సునగంటి జయసుధ, అద్దంకి ప్రియ మాధురి, సీనియర్ న్యాయవాది మోడెమ్ ప్రభాకర్ గౌడ్, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ కన్నారావ్ బస్తీలో ఘనంగా బొజ్జ గణపయ్య తొలిపూజ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొండాపూర్ డివిజన్ హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ కన్నారావు బస్తీ లో కొలువైన విఘ్న వినాయకుని పూజ కార్యక్రమంలో భక్తులు, కాలనీ ప్రజలు పాల్గొని సకల భక్త కోటి కి విఘ్నాలు తొలగించి వారి వారి రంగాలలో విజయాలు సాధించడానికి స్వామీ ఆశీస్సులు ఉండాలనీ వినాయకుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో రామ్ రెడ్డి సుభాష్, వీరన్న, వెంకటేష్, ఓయాష్, నాగరాజు, వీరేంద్ర, లింగా రెడ్డి,సురేష్, డి.అశోక్, మహేష్, శేఖర్, కృష్ణన్న , జి,బాలాచారి, జర్నలిస్ట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని తొలి పూజలు : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో బో రా సత్యనారాయణ ముదిరాజ్ విగ్రహ దాతగా కాలనీలో గణనాథుని ప్రతిష్టించడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా గణనాథునికి ఘనంగా తొలి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేతాజీ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా గణనాథుని నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించి నిశ్చలమైన మనసుతో ఆ గణనాథుని నమ స్కరించి సర్వజనులను సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని ఆ గణనాథుని ప్రార్థించారు. ఈ సందర్భం గా ప్రజలందరూ వినాయకుని మనస్ఫూర్తిగా కొలుస్తూ తమకున్న పనులకు గల విఘ్నాలను తొలగించమని ఆ వినాయకుని ప్రార్థించి అందరూ చల్లగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత సత్య నారాయణ ముదిరాజ్, బోరా నాగమణి ముదిరాజ్, మనవడు కాసాని చార్విన్ ముదిరాజ్, బి పూజ, కిషోర్



కుమార్ కవిత ముదిరాజ్, సిహెచ్ కృష్ణ స్వప్న ముదిరాజ్, సంతోష్ సుమ ముదిరాజ్, అసోసియేషన్ సభ్యులు కే నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, సత్తెమ్మ, బుజ్జమ్మ, లాల్ రెడ్డి, మణికంఠ, యాదగిరి సాగర్, దయాకర్ సాగర్, సోమిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, లవణ చారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, బేరి సాయికిరణ్ యాదవ్, అశోక్, సలీం, బాల్రాజ్ సాగర్, కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహా గణనాథుని దర్శించుకున్నారు.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాటు చేసిన నీటి కొలనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 8):

హయత్ నగర్ తహశీల్దారు కార్యాలయం ఆవరణలో వినాయక నిమజ్జనా నికి ఏర్పాటు చేసిన నీటి కొలను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అదివారం పరిశీలించారు, ఈ పర్యవేక్షణలో ఏఈ హేమ నాయక్ వర్క్ ఇన్స్పెక్షన్ సురేష్, జవాన్ యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల ముందే కుల గణన చేపట్టాలి

**డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్**

ఎల్బీనగర్ నీలగిరి వార్త( సెప్టెంబరు 8):

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం నలుగురు సభ్యులతో సామాజిక న్యాయం పాటిస్తు కమిషన్ ఏర్పాటు చేయడం మూలంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలు హర్షం వ్యక్తం చేశారని డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అన్ని కులాలను సమన్వయ పరుస్తు ముందుకు వెళ్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంతో మహి ళలందరు బస్సు సౌకర్యం వినియోగించుకుంటున్నారని అన్నారు. విద్యుత్, గ్యాస్ సబ్సిడిలను ఉపయోగించుకుంటు న్నారని మరియు రైతులకు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ప్రభుత్వం దేశంలోనే తెలంగాణ ప్రభుత్వము ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల కాలంలోనే అన్ని కులాలకు కార్పొరేషన్లు చైర్మన్ లను సభ్యులను నియమించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దిశగా అడుగులు వేసిందని గుర్తు చేశారు .గత టిఆర్ ఎస్ ప్రభుత్వం రెండు ఎమ్మెల్సీల పదవి చెల్లదని కోట్లు మెట్లు ఎక్కి కోర్టులో కేసు వేసిన అనతి కాలంలోనే కోర్టు వారికి చెంప చెల్లుమనిపించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులను, ఎంపిలను ,ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీ లను ప్రభుత్వ విప్పులను సమన్వయపరచుకొని పాలన దిశగా అడుగు వేస్తున్నారని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా పాలన సాగిస్తున్నారు. తెలంగాణలో అనతి కాలంలోనే స్థానిక ఎన్నికల నిర్వహించి ఎన్నికల ముందే కులగణన చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ ఆలోచనతోనే ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.అందుకనే రాష్ట్రంలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్‌గా గోపి శెట్టి నిరంజన్ సభ్యులుగా రాపాలు జయ ప్రకాష్,తిరుమలగిరి సురేందర్ ,బాల లక్ష్మిలను నియమించడం చాలా సంతోషం అని తెలిపారు.జనాభాలో మెజార్టీ ఉన్న బీసీలు తమ వాటా కావాలని కోరుతున్నారు. పంచాయతీ ఎన్నికల ముందే కులగణన చేసి ఎన్నికలకు వెళు తుందని ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం కులగణన చేసి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చేసి పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందని దాని మూలంగా బిసి కులాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు.



# జిల్లాలోని గ్రామాలలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడండి

### బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ వికారాబాద్ జిల్లా కేంద్రంలో కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించవలసిందిగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తాను ఎన్నో మార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన గాని ఎటువంటి చర్యలు తీసుకున్నందున నేడు ధర్నా చేయాల్సి వచ్చిందని చెబుతూ ఈ ఒక్క కుక్కల బెడద వల్ల ఆర్టికల్ 21 లో ఉన్న మానవ హక్కులు రైట్ టు ప్రొటెక్షన్ ఆఫ్ లైఫ్ మరియు రైట్ టు లిబర్టీ దెబ్బతినే విధంగా మానవులు తమ యొక్క స్వేచ్ఛను ధైర్యాన్ని ఆత్మ రక్షణను కోల్పోతున్న సందర్భంగా ఉన్నందున వెంటనే జిల్లా కలెక్టర్ కుక్కల బెడద నుంచి జిల్లా ప్రజలను నియోజకవర్గ ప్రజలను , పట్టణ ప్రజలను కాపాడవలసిందిగా కోరడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం రోజులుగా తాను కుక్క కాటుకు గురైన కుటుంబాలను పరామర్శించినట్టుగా మీడియానే దానికి సాక్ష్యంగా చెప్పుకొస్తూ అదేవిధంగా తక్షణమే ప్రభుత్వం , జిల్లా కలెక్టర్ దీని పట్ల పరిష్కారం చూపాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవదాసు సురేష్ గౌడ్ సత్యం విజేందర్ తిరుపతి సురేందర్ రెడ్డి సూర్య గౌడ్ నరసింహులు మల్లేష్ మహేందర్ ఇతరులు పాల్గొనడం జరిగింది.

# మైనర్ బాలిక పై అత్యాచారం

### ముగ్గురు నిందితుల పై ఫోక్సో కేసు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దుబ్బాక మండలంలోని ఒక గ్రామానికి చెందిన 9వ తరగతి చదివే బాలికకు ముగ్గురు యువకులు మాయ మాటలు చెప్పి, వేరు వేరు సమయాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడగా, బాలిక గర్భవతి కావడంతో, ముగ్గురు యువకుల పై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ ఘటన దుబ్బాక పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. సిద్దిపేట ఏసీపీ జి.మధు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక మండలంలోని ఒక గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి చదివే బాలిక ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో తల్లి ఆమెను సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళింది. అక్కడ బాలికను పరీక్షించిన వైద్యులు ఆమె గర్భవతి అని తేల్చారు. వెంటనే వైద్యులు సిద్దిపేట భరోసా కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో, భరోసా కేంద్రానికి చెందిన అధికారులు గర్భవతి అయిన బాలిక నుంచి పూర్తి వివరాలను సేకరించారు. దుబ్బాక మండలానికి చెందిన ఒక యువకుడు, అక్బర్ పేట- భూంపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు గత మార్చి, ఏప్రిల్ నెలల్లో బాలిక తల్లి ఇంట్లో లేని సమయంలో వివిధ సమయాల్లో ఇంటికి వచ్చి బాలికకు మాయమాటలు చెప్పి, లోబర్చుకొని పలుమార్లు అత్యాచారం చేశారు. దీంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు యువకుల పై ఫోక్సో కేసు నమోదు చేసి, ఆదివారం రిమాండ్ కు తరలించారు. ఎవరైనా బాలికల పై, మహిళల పై అఘాయిత్యాలకు, అకృత్యాలకు, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. మీడియా సమావేశంలో సీఐ పి. శ్రీనివాస్, ఎస్సై వి.గంగరాజు ఉన్నారు.

# అయ్యప్ప ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ



**నీలగిరి వార్త:**

బాన్సువాడ అయ్యప్ప ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా భక్తులకు మట్టి గణపతి ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి సైతం 500 మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ కమిటీ బాన్సువాడ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్ రెడ్డి మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని నివారించడానికి మట్టి గణపతులు వాడాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతిని పూజిస్తే మోక్షం అధికంగా లభిస్తుందని హితవు పలికారు. హిందూ బంధువులు, భక్తులందరూ రంగురంగుల గణపతులను మానేసి, మట్టి గణపతులను పూజించి నీటి కాలుష్యాన్ని నివారణ చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో దాతలు, భక్తుల సహకారంతో, అయ్యప్ప గురుస్వాముల సహకారంతో, ఎక్కువ మొత్తంలో మట్టి గణపతులు పంపిణీ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, అయ్యప్ప గురుస్వాములు, తదితరులు ,పాల్గొన్నారు.

# మహా గణపతికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దంపతులతో మొదటి రోజు ప్రత్యేక పూజలు











**నీలగిరి వార్త (సెప్టెంబరు 8):**

శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహా గణపతికి సతి సమేతంగా పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .వినాయక చవితి సందర్భంగా జిల్లా కలెక్టర్ .జిల్లా ప్రజలకు, అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక విగ్రహం వద్ద కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మన స్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వికారాబాద్ జిల్లా పరిధి లోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభ యాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో సెప్టెంబర్ 9,10,11,వ తేదీలలో అన్నదాన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పూజా కార్యక్రమంలో నరేందర్, అరుణ్, సతీష్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, గృహాల, పశు సంపద వివరాల నివేదికలను సమర్పించాలి

### సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు









**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆదివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వర్షాల వల్ల జరిగిన నష్టాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నష్టపోయిన రైతుల వివరాల నివేదికలను సమర్పించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఏ ఒక్కరు కూడా నష్టాల వివరాలను నమోదు చేయలేదు అనే ఫిర్యాదులు రాకుండా అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లు , ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ భవనాలతో పాటు పశు సంపద నష్టాలను కూడా సమర్పించాలని ఆమె సూచించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలను కూడా పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు నివేదికలు తయారు చేయాలని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టాల నివేదికలు సమర్పించాలని ఆమె తెలిపారు. జిల్లాలోని చెరువులు, కుంటల వివరాలను ఇరిగేషన్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు భూములను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా అధికారులు మొక్కల కుండీలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని పంట నష్టాలను అధికారులతో కలిసి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ పరిశీలించారు. పంట నష్టంపై తెలుసుకోవడానికి అధికారులు గ్రామాల్లోకి వస్తున్నారా అని ఆమె రైతులను అడిగి తెలుసుకోగా, అధికారులు పొలాల వద్దకు వచ్చి తెలుసుకుంటున్నారని ఆమెకు తెలిపారు.

# యనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ని సందర్శించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ పట్టణంలో కుక్కల బెడదను తగ్గించడానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ తీవ్రంగా చేసిన ప్రయత్నం ఫలించి.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చొరవతో పట్టణంలోని యనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో 42 కెనెల్స్ నిర్మించడం జరి గింది. ఈరోజు పట్టణంలోని యనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను చైర్ పర్సన్ సందర్శించారు. ఈ సందర్భంగా కుక్కలకు జరుగుతున్న సర్జరీలను పరిశీలించారు. అనం తరం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణంలో 1300 కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని, వీటన్నిటికీ సర్జరీలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయ డం జరిగిందని చైర్ పర్సన్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చొరవతో వెటర్నిటీ డాక్టర్లతో సర్జరీలు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కమల నగర్ కాలనీ నుండి తీసుకెళ్లిన 13 కుక్కలకు సర్జరీలు చేయడం జరి గింది. కావున త్వరలోనే వికారాబాద్ పట్టణంలో కుక్కల బెడద అనేది లేకుండా చర్యలు తీసుకుంటామని అ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు





**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 8):**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధిలోని 4వ,వార్డు యాదాద్రి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ముత్తడి రమాదేవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ చవితి కష్టాలను తొలగించి ప్రజల జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని గణనాథున్ని ప్రార్థించానని అన్నారు.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసీసీ) అధ్యక్షులుగా నియమితులైన గౌ. శ్రీ బొమ్మ. మహేష్ కుమార్ గౌడ్ గారిని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్. టిపిసీసీ నియర్ అధికార ప్రతినిధి. కల్వ సుజాత గుప్తా .

# వాడవాడలో వినాయక చవితి వేడుకలు

### - పల్లె పల్లెల్లో పండుగ వాతావరణం

### - ప్రజలు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి



**నీలగిరి వార్త:**

వినాయక చవితి నవరాత్రులతో సందర్భంగా తొలి రోజు రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వాడల్లో మహా గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు... ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది... చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ తమ గల్లీలో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. లయన్స్ క్లబ్... ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనగామ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి నేపథ్యంలో రఘునాథపల్లి మండలంలోని వివిధ వినాయకులను పరిశీలించి పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎక్కడ కూడా ఇలాంటి గొడవలు ఘర్షణలకు పాల్పడవద్దని కోరారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్... ప్రముఖ వ్యాపారవేత్త కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా... లయన్స్ క్లబ్ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్.... అంగన్వాడి టీచర్ కవిత... వివో మినుముల పద్మావతి యాదవ రెడ్డి దంపతులు.. బ్యాంక్ స్టేట్ లో మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్.. కోళ్ల సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో నేటి ప్రజావాణి రద్దు

**నీలగిరి వార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దునట్లు కలెక్టర్ కార్యాలయం ప్రకటించింది. రాష్ట్రంలో భారీ గా కురిసిన వర్షాలకు మహబూబాబాద్ జిల్లా లో అనేక గ్రామాలు, అతలాకుతలం అయ్యాయి, వేలాది ఎకరాలల్లో పంటచేల్లు దెబ్బ తిన్నాయి. రహదారులు,చెరువులు, కుంటలు తెగిపోయాయి. ఇవ్వన్నీ పునరుద్ధరణ చేసేక్రమంలో మళ్ళీ భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులంతా ప్రజల ఇబ్బందులు పరిష్కరించడంలో, వచ్చే వర్షాలకు జాగ్రత్తలు తీసుకోవడం లో బిజీగా ఉన్నందున ఈ రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

